అనుదినం... జనస్వరం

# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

## పదవ తరగతి ఫలితాల
## ప్రత్యేక సంచిక-కరీంనగర్

Congratulations to all SSC Students

08 పేజీలు | గురువారం 11 మే 2023 | www.navatelangana.com

# టెన్త్ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల హవా

## వివేకానంద, సురభి ప్రైవేటు పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ - గంగాధర

పదోతరగతి ఫలితాల్లో గంగాధర మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల హవా కొనసాగింది. గర్షకుర్తి, గంగాధర, కురిక్యాల, మల్లాపూర్, ఒద్యారం, ఉప్పర మల్యాల, బూరుగుపల్లి, గట్టు భూత్కూర్‌తోపాటు మధురానగర్ చౌరస్తాలో ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాల, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, గంగాధర బ్లాక్‌లోని బీసీ బాలుర గురుకుల పాఠశాల, న్యాలకొండపల్లిలోని మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల, ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో టెన్త్ పరీక్షలు రాసిన 625 మంది విద్యార్థుల్లో 610 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో న్యాలకొండపల్లి మోడల్ స్కూల్‌లో ముగ్గురు, గురుకుల పాఠశాలల్లో ముగ్గురు విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. గంగాధర వివేకానంద హైస్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థులు 10జీపీఏ, మధురానగర్ చౌరస్తాకు చెందిన సురభి హై స్కూల్ కు చెందిన నలుగురు విద్యార్థులు 10జీపీఏ సాధించారు. 10 జీపీఏ సాధించిన వారిలో వివేకానంద హైస్కూల్‌కు చెందిన జి.చందన, శ్రావ్య, శైని, వైశాలి ఉండగా, సురభి హైస్కూల్‌కు చెందిన ఎం.డి.అబ్దుల్ అజీజ్, శ్రీనయన, మహేశ్వరి, ఎండి సుభాన్ 10 జీపీఏ సాధించారు. వివేకానంద, సురభి హైస్కూళ్ల నుండి టెన్త్ పరీక్షలు రాసిన ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించారు. వివేకానంద, సురభి హైస్కూల్లో 10 జీపీఏ సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు పర్రెం లక్ష్మారెడ్డి, చిప్ప వీరేశం, ప్రధానోపాధ్యాయులు ఉషారాణి, అనంతరెడ్డి, నర్సింగరావు, చిప్ప వీరనర్సయ్య, ఉపాధ్యాయులు అభినందించారు. గంగాధర మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ప్రతీ యేటా ఏదో ఒక పాఠశాల మాత్రమే 10 జీపీఏ సాధించి టాపర్స్‌గా నిలిచేది. కాని ఈసారి వివేకానంద, సురభి హైస్కూళ్లలోని విద్యార్థులు సమాన స్థాయిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులు ఉండడం గమనార్హం.


10జీపీఏ సాధించిన సురభి హై స్కూల్ విద్యార్థులు


10 జీపీఏ సాధించిన విద్యార్థులు

# హుజూరాబాద్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - హుజురాబాద్

పదోతరగతి ఫలితాల్లో హుజురాబాద్‌లోని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి సత్తా చాటారు. హుజురాబాద్ మండలంలోని ప్రైవేట్ విద్యాసంస్థల్లో 10/10 తొమ్మిది మంది విద్యార్థులు సాధించగా ప్రభుత్వ పాఠశాలలో చెల్పూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో వి. వర్శిణి 10/10 సాధించింది.


విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ నరసింహారెడ్డి

హుజురాబాద్‌లోని విజ్ఞాన్ నెక్స్ జెన్ హై స్కూల్ విద్యార్థులు మూగల శ్రీవర్ధన్, బొక్కల శ్రీజా, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వి.అనుష్క, కే.పల్లవి, మాంటిసోరి హై స్కూల్‌లో గుండేటి నాగలక్ష్మి, నార్లగిరి ఆర్య 10/10 జీపీఏ సాధించారు. టెట్రా హెడ్రాన్‌లో మెరుగు సాత్విక్‌రెడ్డి, వివేకవర్ధినిలో శ్రీహిత, శ్రీ కాకతీయలో సిహెచ్.సౌమిక 10/10 సాధించారు. కేరళ హైస్కూల్లో 9.8, న్యూ శాతవాహన హైస్కూల్లో వెముగంటి నవ్య 9.7 న్యూ కాకతీయ హై స్కూల్ లో అక్షయ 9.3 సాధించారు.


కే పల్లవి 10/10


నార్ల గిరి ఆర్య 10/10

### రికార్డ్ సృష్టించిన చెల్పూర్ పాఠశాల

హుజురాబాద్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలు 13 ఉండగా 269 మంది విద్యార్థులు పరీక్షలు రాసారు. అందులో 231మంది ఉత్తీర్ణులయ్యారని హుజురాబాద్ ఎంఈఓ కెవి.నరసింహారెడ్డి తెలిపారు. చెల్పూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థి వి.వర్షిని 10/10 సాధించింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు అభినందించారు. హుజురాబాద్ పట్టణంలో విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు అంబేద్కర్ చౌరస్తా వద్ద సంబరాలు చేసుకున్నారు.

## రామడుగు మండలంలో 75.68 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ - రామడుగు

పదోతరగతి పరీక్షలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 75.68 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 464మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 424మంది ఉత్తీర్ణత సాధించారు. జడ్పీహెచ్ఎస్ గోపాలరావుపేట విద్యార్థిని కె.మధువిశాల 9.7 సాధించింది. ఆల్ఫోర్స్ హైస్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు10జీపీఎ, శ్రీ ప్రగతి హైస్కూల్ గోపాలరావుపేటకు చెందిన విద్యార్థిని పూరెల్ల వైష్ణవి10 జీపీఎ సాధించారు. అక్షర హైస్కూల్ గుండి గోపాలరావుపేటకు చెందిన నలుగురు విద్యార్థులు 9.8, తొమ్మిదిమంది 9.7, ముగ్గురు 9.5జీపీఎ సాధించారు. వెలిచాల సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు మొగుళ్ల శిరీష, కాడె రిచిత 9.7 జీపీఎ సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు స్కూల్ నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

## టెన్త్‌లో జమ్మికుంట విద్యార్థుల అత్యుత్తమ ఫలితాలు

నవతెలంగాణ - జమ్మికుంట

పదోతరగతి ఫలితాలలో జమ్మికుంట మండలం విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. మొత్తం 13 ప్రభుత్వ పాఠశాలల నుండి గాను 293 మంది పరీక్షకు హాజరుకాగా 272 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 86 శాతం, బాలికలు 93 శాతంతో మొత్తం ప్రభుత్వ పాఠశాలలు 93శాతం ఉత్తీర్ణత సాధించాయి. మైనారిటీ ఉన్నత పాఠశాలకు డి.పూజ 10/10 జిపిఎ గ్రేడ్ సాధించారు. మండలంలోని 15 ప్రైవేట్ పాఠశాలల్లో 596 మంది పరీక్షకు హాజరుకాగా 365మంది బాలురు, 222 మంది బాలికలు మొత్తం 587 మంది ఉత్తీర్ణులైనారు. బాలుర శాతం 98, బాలికల శాతం 99 మొత్తం 98 శాతం వచ్చింది. ప్రైవేట్ పాఠశాలలలో 28 మంది10/10 జిపిఎ గ్రేడ్ సాధించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సంవత్సరము 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి, జమ్మికుంట మండలానికి మంచి పేరు తెచ్చినటువంటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలలో 89 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ - ఇల్లందకుంట

పదోతరగతి పరీక్ష ఫలితాల్లో ఇల్లందకుంట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 89శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి విడుపు శ్రీనివాస్ తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసి మరిన్ని ఉత్తమ ఫలితాలకు కృషిచేస్తామని తెలిపారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు.

## మరోమారు జాన్సన్ ప్రభంజనం


విద్యార్థులతో జాన్సన్ గ్లోబల్ హై స్కూల్ కరెస్పాండెంట్ వి.మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్

పదో తరగతి ఫలితాలలో జాన్సన్ గ్లోబల్ హై స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారు. బి.రేష్మిత, ఎం.అనుశ్రీ 10జీపీఏ, జీ.రిత్విక, ఎం.సాయిశ్రీ, టి.షారన్ రోడా, ఎం.నిఖిల్ రెడ్డి, వి.సాయి శ్రీహర్ష 9.8జీపీఏ, కె.గాయత్రి, ముస్కాన్ యాదవ్, ఎం.వరేణ్య, నవాజ్ అలీ 9.7జీపీఏ, 30 విద్యార్థులకుపైగా 9.0జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ వి.మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. పరిమితమైన విద్యార్థులతో అద్భుతమైన ఫలితాలు సాధించామని తెలియజేయడానికి గర్వపడుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ అభినందనలు తెలిపారు. ఈ విజయోత్సంలో డైరెక్టర్స్ ఎంపీ.వరప్రసాద్, కె.రామ్‌రెడ్డి, సింహాచలం, వంగల సంతోష్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ చూపిన లారెల్ హైస్కూల్ విద్యార్థులు


విద్యార్థులతో లారెల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ మంజులారావు

నవతెలంగాణ - కరీంనగర్

లారెల్ హై స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. ముగ్గురు విద్యార్థులు 10జీపీఏ, 9మంది విద్యార్థులు 9.8జీపీఏ, 56.5శాతం మంది విద్యార్థులు 9.0జీపీఏ ఆపైన పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ మంజులారావు అభినందించారు.

## 10జిపిఏ సాధించిన తోట కీర్తన పటేల్


విద్యార్థిని తోట కీర్తన పటేల్

నవతెలంగాణ - చొప్పదండి

మండలంలోని మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని, కొలిమికుంట ఎంపీటీసీ తోట కోటేష్ పటేల్ కూతురు తోట కీర్తన పటేల్ పదోతరగతి ఫలితాల్లో 10జిపిఏ సాధించి అత్యుత్తమ ప్రతిభను కనబరిచింది. మొత్తం మండలంలో 511 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాయగా462 మంది ఉత్తీర్ణులు అయ్యారు. 90. 41 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈఓ అంబటి వేణు కుమార్ తెలిపారు. 10 జీపీఏ పాయింట్లు సాధించిన విద్యార్థి నీ తోట కీర్తన పటేల్‌ను ఎంఈఓ ప్రత్యేకంగా అభినందించారు.

## పది ఫలితాల్లో వేదం విద్యార్థుల విజయదుందుభి

నవతెలంగాణ - కరీంనగర్

పదో తరగతి ఫలితాల్లో వేదం విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. రాష్ట్రస్థాయి 10/10 జీపీఏ మార్కులు సాధించిన పి.నిత్యశ్రీ, 9.8 యు.మనస్విని, సీహెచ్.స్నేహిత, పదో తరగతిలో సగానికి పైగా విద్యార్థులు 9జీపీఏ మార్కులు సాధించినందుకు పాఠశాల కరస్పాండెంట్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఫలితాల సాధనకు సహకరించిన తల్లిదండ్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పది ఫలితాల్లో రత్నం విజయఢంకా



విద్యార్థులతో రత్నం పాఠశాల డైరెక్టర్ రత్నయ్య

నవతెలంగాణ - కరీంనగర్

పది ఫలితాల్లో రత్నం విద్యార్థులు విజయఢంకా మోగించారు. 10 మంది విద్యార్థులు 10జీపీఏ, నలుగురు 9.8జీపీఏ, 10మంది 9.7జీపీఏతో తమ సత్తా చాటారని పాఠశాల డైరెక్టర్ రత్నయ్య తెలిపారు. ఆర్.సాయిశ్రీవర్షిణి, ఎస్.శృతి, టి.వైష్ణవి, కే.లలితాంబిక, ఆర్.వైష్ణవి, సీహెచ్.శివాని, ఎం.రిశ్వికారెడ్డి, సీహెచ్.సుధిక్ష, ఈ.అనన్య, సీహెచ్.అక్షయని 10జీపీఏ, ఎన్.శివాన్విత, కే.అనురాగ్, జి.స్నిగ్ధ, జి.అక్షయ 9.8జీపీఏ సాధించారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ కే.రమేష్, ప్రిన్సిపాల్, పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన తేజస్ విద్యార్థులు




విద్యార్థులను అభినందిస్తున్న తేజస్ జూనియర్ కళాశాల ఛైర్మెన్ సీహెచ్.సతీష్


నవతెలంగాణ - కరీంనగర్

ఇంటర్ ఫలితాలలో తేజస్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో కే.యశ్వంత్ 465, యు.హర్షిత్ 464, టి.గణేష్ 463, ఎం.రమేష్ 461 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 984, ఎస్.శ్రవన్‌రెడ్డి 981 మార్కులు, ద్వితీయ సంవత్సరం సీఈసీలో ఏ.అక్షయ్ 973 మార్కులు సాధించారు. ఇటీవల ప్రకటించిన జేఈఈ మెయిన్స్ 2023 ఫలితాల్లో 12 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌కు ఎంపికయ్యారని తేజస్ జూనియర్ కళాశాల ఛైర్మెన్ సీహెచ్.సతీష్‌రావు తెలిపారు.

## పదిలో ప్రతిభ కనబరిచిన 'సువిద్య' కుసుమాలు..

నవతెలంగాణ - కరీంనగర్

స్థానిక విద్యానగర్‌లోని సువిద్య పాఠశాల విద్యార్థులు పది ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. జి.శివాని 10జీపీఏ, సీహెచ్.చత్రపతి, ఏ.మనస్విని 9.8జీపీఏ, ఎం.స్నేహ 9.7జీపీఏ, ఎం.కీర్తన, ఆర్.ఋషి 9.5జీపీఏతో పాటు సుమారు 15 మంది విద్యార్థులు 9జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మట్టతిల్ బాబు, ప్రిన్సిపాల్ మధు కుమార్, శేషుమని, ఉపాధ్యాయులు అభినందించారు.




ఉత్తమ గ్రేడ్స్ సాధించిన సువిద్య పాఠశాల విద్యార్థులు

## ఇంటర్మీడియట్-2023 ఫలితాలలో

# శ్రీ చైతన్య విద్యాసంస్థల విజయదుందుబి






నవతెలంగాణ కరీంనగర్

ఇంటర్-2023 ప్రథమ, ద్వితీయ ఫలితాలలో కరీంనగర్ శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయదుందుబి మోగించారు. ప్రకటించిన ఫలితాలు శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బొకెలు అందజేసి సత్కరించారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా అభ్యసించి గణనీయమైన మార్కులు సాధించి మెరుగైన ఫలితాలను రాబట్టారు. అంకిత భావంతో కృషి చేస్తే... సాధించలేనిది ఏదీ లేదని నిరూపించారు. ప్రతిభావంతుల వివరాలు రెండవ సంవత్సర ఫలితాలలో యం.పి.సి నందు పి. బిందు 990, బై.పి.సి నందు జి. రోషిని 989, యం.ఇ.సి నందు జి. ఈశ్వర్ తేజ 983. మొదటి సంవత్సర ఫలితాలలో యం.పి.సి. నందు కె. విశ్వహరితాజ్ 466, కె. స్నిగ్ధ 466, కె. అక్షయ 466. బి.పి.సి నందు యం. సిరివెన్నెల 435. యం.ఈ.సి నందు టి. హారిక 479, సి.ఈ.సి నందు జె. ప్రశాంత్ 491 మార్కులు సాధించారు.

నాణ్యమైన కార్పోరేట్ స్థాయి విద్యను ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యార్థులకు అందించాలనే ఉద్దేశ్యంతో శ్రీ చైతన్య విద్యాసంస్థలు నడుస్తున్నాయని తెలిపారు. శ్రీ చైతన్య గ్రూప్ అఫ్ జూనియర్ కళాశాలలు స్థాపించిన నాటి నుండి రాష్ట్ర స్థాయి ర్యాంకులకు కేరాఫ్ గా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తున్నామని తెలిపారు. పటిష్టమైన ప్రణాళికలతో పాటు నిరంతర పర్యవేక్షణ, అధ్యాపకుల అత్యుత్తమ బోధన విద్యార్థులు పట్టుదల, అహర్నిషలు కృషి ఫలితంగా శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు మరియు అత్యుత్తమ ఫలితాలతో విజయం సాధించారని తెలిపారు. ప్రతి ఏడాది ఎంసెట్, నీట్, ఐఐటి జెఈఈ తదితర పోటీ పరీక్షలలో విద్యార్థులు ర్యాంకులు సాధించి శ్రీచైతన్య ఆణిముత్యాలుగా నిలుస్తున్నారని తెలిపారు. అత్యున్నత ఫలితాలు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, ఈ ఘన విజయంలో పాలు పంచుకున్న తమ అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి , డీన్ జగన్ మోహన్ రెడ్డి , జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ మల్లారెడ్డి , తిరుపతిరెడ్డి , శ్రీనివాస్ , రాధాక్రిష్ణ , ఎజియం శ్రీనివాస్ , అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## 10/10 సాధించిన ఆదర్శ పాఠశాల బాలికలు

నవతెలంగాణ-వెల్గటూర్





మండలంలోని కుమ్మర పల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థి నులు బుధవారం ప్రకటిం చిన పదో తరగతి ఫలితాల్లో కొండపర్తి కౌవల్య ముత్తునూర్, దానిశెట్టి వర్షిని వెల్గటూర్ 10/10 సాధించిన ఎంఈవో బత్తుల భూమయ్య పేర్కొ న్నారు. మండలంలోని ఒకే పాఠశాల నుంచి ఇద్దరు 10/10 సాధించి, మొదటి విద్యార్థినులుగా నిలిచారని చెప్పారు. ప్రిన్సిపాల్ కే. శ్రీనివాస్ మాట్లాడుతూ.. మండలంలోనే మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను అభినందించారు.

## 10జీపీఏ సాధించిన విద్యార్థులు

నవతెలంగాణ -రాయికల్



సల్ల మీనా 10జీపీఏ

పది ఫలితాలలో రాయికల్ పట్టణ, మండలంలో నలుగురు విద్యార్థులకు 10 జీపీఏ సాధించారు. పట్టణంలోని ప్రగతి హై స్కూల్ ఇద్దరు విద్యార్థులు సల్ల మీనా, బియ్యాని లోకేష్, కష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి సాయి దీక్షిత్, అల్లిపూర్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థి అఖిల్‌లు 10 జీపీఏ ఉత్తమ మార్కులు సాధించారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 504 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 444 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రవేట్ పాఠశాల విద్యార్థులు 235 మంది పరీక్షకు హాజరు కాగా 230 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మండల విద్యాధికారి మూలస్తం గంగాధర్, ప్రగతి స్కూల్ కరస్పాండెంట్ బాలే శేఖర్, కష్ణవేణి స్కూల్ కరస్పాండెంట్ వేణుగోపాల్ రావు లు ఉపాధ్యాయులు అభినందిం చారు.

# ప్రశాంతంగా ఎంసెట్ ప్రవేశపరీక్ష




విద్యార్థుల హాల్ టికెట్లు పరిశీలిస్తున్న అధ్యాపకులు



నవతెలంగాణ - తిమ్మాపూర్

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ ఎంసెట్-23 ప్రవేశ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా జరిగింది. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఎంసెట్ నిర్వహణకు ఏడు పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ పరీక్షను ఉదయం, మధ్యాహ్నం నిర్వహించారు. తిమ్మాపూర్ మండలంలోని జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో 80 మంది గాను ఉదయం ఐదుగురు, మధ్యాహ్నం ఐదుగురు గైర్హాజరయ్యారు. కరీంనగర్‌లోని వివేకానంద ఇంజనీరింగ్ కళాశాలలో 100 మందికి ఉదయం ఆరుగురు, మధ్యాహ్నం ఒకరు గైర్హాజరయ్యారు. వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో 720 మందికి ఉదయం 36 మంది, మధ్యాహ్నం 28 మంది, అల్ఫోర్స్ కరీంనగర్ కళాశాలలో 80 మందికి ఉదయం నలుగురు, మధ్యాహ్నం ముగ్గురు, హుజురాబాద్ కిట్స్ కళాశాలలో 90 మందికి ఉదయం ఐదుగురు, మధ్యాహ్నం ఇద్దరు, శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో 90మందికి ఉదయం ఆరుగురు, మధ్యాహ్నం నలుగురు గైర్హాజరు అయ్యారు. అలాగే శ్రీ చైతన్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో 1080కి ఉదయం 15, మధ్యాహ్నం 8 మంది గైర్హాజరైనట్లు పరీక్షా నిర్వాహకులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎల్ఎండి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

నవతెలంగాణ



# ఆశాజనకంగానే టెన్త్ ఫలితాలు

- ఈ యేడాది కూడా అత్యధిక ఉత్తీర్ణతలో బాలికలదే పైచేయి
- సత్తా చాటిన గురుకులాలు, కేజీబీవీలు, మోడల్‌స్కూళ్లు..
- రాష్ట్రంలో కరీంనగర్ జిల్లాకు 4వ స్థానం, 24వ స్థానంలో జగిత్యాల జిల్లా
- 6, 9 స్థానాల్లో రాజన్నసిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలు
- జూన్ 14 నుంచి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

పదో తరగతి పరీక్షా ఫలితాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆశాజనకంగా కనిపించాయి. బుధవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ఎస్‌సీఆర్‌సీటీ కార్యాలయంలో పదో తరగతి ఫలితాలను విడుదల చేశారు. గత నెల 3 నుంచి 13వరకు జరిగిన పరీక్షలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 37700 మంది పరీక్ష రాశారు. ఇందులో బాలికలు 18469 మందికాగా బాలురు 19231మంది ఉన్నారు. ఏదేమైనా పదోతరగతి పరీక్షా ఫలితాల్లో అత్యధిక ఉత్తీర్ణతాశాతంతో బాలికలదే పై చేయిగా నిలిచింది. రాష్ట్రంలో కరీంనగర్ 4వ స్థానంలో నిలవగా జగిత్యాల 24వ స్థానానికి పరిమితమైంది. 6వ స్థానంలో రాజన్నసిరిసిల్ల జిల్లా, 9వ స్థానానికి పెద్దపల్లి జిల్లా పరిమితమైంది. మొత్తంగా ప్రయివేటుకు ధీటుగానే ఈసారి గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదవడం గమనార్హం.

| జిల్లా | హాజరైన విద్యార్థులు | | | ఉత్తీర్ణత పొందిన వారు | | | ఉత్తీర్ణతా శాతం | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | బాలురు | బాలికలు | మొత్తం | బాలురు | బాలికలు | మొత్తం | బాలురు | బాలికలు | మొత్తం |
| కరీంనగర్ | 6377 | 5751 | 12128 | 6024 | 5497 | 11521 | 94.46 | 95.58 | 95.00 |
| రాజన్నసిరిసిల్ల | 3124 | 3362 | 6486 | 2919 | 3202 | 6121 | 93.44 | 95.24 | 94.37 |
| పెద్దపల్లి | 4016 | 3911 | 7927 | 3683 | 3649 | 7332 | 91.71 | 93.3 | 92.49 |
| జగిత్యాల | 5714 | 5445 | 11159 | 4639 | 4740 | 9379 | 81.19 | 87.05 | 84.05 |
| మొత్తం | 19231 | 18469 | 37700 | 17265 | 17088 | 34353 | 89.77 | 92.52 | 91.12 |

## నాలుగు జిల్లాల్లో బాలికలే టాప్

ఉమ్మడి జిల్లాలోని కరీంనగర్, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల, జగిత్యాల జిల్లాల్లో బాలికలే అత్యధిక ఉత్తీర్ణత సాధించడంలో ముందువరుసలో ఉన్నారు. కరీంనగర్ జిల్లాలో మొత్తం 12128 మంది పరీక్ష రాయగా 11521 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలురు 94.46శాతంగా ఉండగా.. బాలికలు 95.58శాతం ఉత్తీర్ణులయ్యారు. రాజన్నసిరిసిల్ల జిల్లాలో 6486 మంది పరీక్ష రాస్తే 6121 మంది పాస్ అయ్యారు. ఇందులో బాలికలు 95.24శాతం ఉత్తీర్ణత సాధిస్తే బాలురు 93.44శాతం ఉత్తీర్ణులయ్యారు. పెద్దపల్లి జిల్లాలో 7927 మంది పరీక్ష రాయగా ఇందులో 7332 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో బాలికలు 93.3శాతం ఉత్తీర్ణత సాధించగా బాలురు 91.71శాతం పాస్ అయ్యారు. జగిత్యాల జిల్లాలో 11159 మంది పరీక్ష రాయగా 9379 మంది మాత్రమే (84.05శాతం) ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 87.05మంది పాస్ కాగా బాలురు 81.19 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ క్రమంలో ప్రయివేటు పాఠశాలల కంటే ప్రభుత్వ స్కూళ్లలోనే మెరుగైన ఫలితాలు వచ్చాయి. అందులోనూ కేజీబీవీలు, మోడల్‌స్కూళ్లు, గురుకులాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు జూన్ 4 నుంచి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్టు రాష్ట్ర విద్యాశాఖ తెలిపింది.

## సిద్ధార్థ విజయ ప్రభంజనం



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్‌రెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్

స్థానిక మంకమ్మతోట, భగత్ నగర్‌లోని సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. 11 మంది విద్యార్థులు 10జీపీఏ, 14 మంది విద్యార్థులు 9.8జీపీఏ, 21 మంది విద్యార్థులు 9.7జీపీఏ, 125 మంది విద్యార్థులు 9.0జీపీఏ, అంతకన్నా ఎక్కువ పాయింట్లు సాధించారు. ఈ విద్యా సంవత్సరం మొత్తం 238 మంది విద్యార్థులు హాజరు కాగా 99 శాతం ఉత్తీర్ణతతో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్ రెడ్డి పుష్పగుచ్ఛాలతో విద్యార్థులను అభినందించారు. ఈ విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అచీవర్స్ విద్యార్థుల ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న అచీవర్స్ పాఠశాల డైరెక్టర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవి

నవతెలంగాణ - కరీంనగర్

స్థానిక కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాల విద్యార్థులు ఎస్సెస్సీ ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో అత్యధిక జీపీఏలు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఇందులో అత్యధిక జీపీఏలు సాధించి 100శాతం ఉత్తీర్ణతతో ముందు వరుసలో నిలిచారు. సబ్జెక్టుల వారిగా తెలుగులో 10 మంది, హిందీలో 10 మంది, ఇంగ్లీషులో 15 మంది, గణితంలో 10 మంది, సైన్స్‌లో 10 మంది, సోషల్‌లో 10 మంది అత్యధికంగా సాధించి అగ్రగామిగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవి లు సన్మానించి అభినందించారు.

## మానేరు విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ - కరీంనగర్



మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి

పదో తరగతి ఫలితాల్లో కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ జీపీఏ గ్రేడ్‌ను సాధించి ప్రభంజనం సృష్టించినట్లు మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు సనా ఫర్హత్, సహస్ర, శిరీష, చరిస్మా, స్ఫూర్తి, స్నిగ్ధ, హన్సిక, అన్నాన్, దర్శిల్ లు 10 జీపీఏ గ్రేడ్‌ను సాధించినట్లు తెలిపారు. 14 మంది విద్యార్థులు 9.8 జీపీఏ, 9.7 జీపీఏ గ్రేడ్ ఏడుగురు, 9.5 జీపీఏ 8మంది విద్యార్థులు సాధించగా మొత్తం 9పై జీపీఏ గ్రేడ్‌ను 54 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. మానేరు విద్యాసంస్థల విద్యార్థులందరు ఉత్తీర్ణులై 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఇటీవల దేశ వ్యాప్తంగా వెల్లడైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో సైతం మానేరు పూర్వ విద్యార్థులు దేశ వ్యాప్తంగా ర్యాంక్లను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. కరీంనగర్‌లో 37 సంవత్సరాలుగా అత్యున్నతమైన ప్రమాణాలతో విద్యనందిస్తున్న ఏకైక విద్యాసంస్థ మానేరు అని అన్నారు. గత సంవత్సరంలో వెల్లడైన సెమ్స్ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్‌తో పాటు స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌ను సైతం కైవసం చేసుకొన్నట్లు గుర్తు చేశారు. అలాగే విద్యార్థులను మానేరు విద్యాసంస్థల డైరెక్టర్లు కడారి సునీతా రెడ్డి, కడారి కృష్ణారెడ్డి, కడారి శ్వేతారెడ్డి, ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు అభినందించారు.

## వసంత్ వ్యాలీ విద్యార్థులు విజయకేతనం



విద్యార్థులతో పాఠశాల కరస్పాండెంట్ స్వరూపబుచ్చిరెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్

పదో తరగతి ఫలితాల్లో వసంత్ వ్యాలీ పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. జి.రుతిక్‌తేజ్, కే.కల్కివర్ధన్, పి.మణిదీప్, పి.రిషిక 10జీపీఏ సాధించారు. 35 మంది విద్యార్థులు 9పైబడిన జీపీఏలను సాధించారు. ధీటైన యాజమాన్య పర్యవేక్షణలో అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో ఇది సాధ్యమైందని పాఠశాల కరస్పాండెంట్ స్వరూప బుచ్చిరెడ్డి తెలిపారు.

## అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సాధన విద్యార్థులు

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్‌లోని స్థానిక జ్యోతినగర్‌లో గల సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వంద శాతం ఉత్తీర్ణత సాధించారని, 'ఏ' గ్రేడ్ 18 మంది విద్యార్థులు పొందారని పాఠశాల కరస్పాండెంట్ సీహెచ్.శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్, అకాడమిక్ డైరెక్టర్ సీహెచ్.నీలిమ పుష్పగుచ్ఛాలతో అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ సీహెచ్.శ్రీనివాస్‌రావు



# పది ఫలితాల్లో అల్ఫోర్స్ ప్రభంజనం

నవతెలంగాణ - కరీంనగర్

పదోతరగతి 2023 ఫలితాలలో అల్ఫోర్స్ అఖండ విజయం సాధించింది. అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్‌కు చెందిన 106 మంది విద్యార్థులు విశేష ప్రతిభతో 10జీపీఏ సాధించారు. 96 మంది విద్యార్థులు 9.8జీపీఏ, 77 మంది 9.7జీపీఏ, ఒక విద్యార్థి 9.6 జీపీఏ, 71మంది విద్యార్థులు 9.5జీపీఏ సాధించారు. 9జీపీఏపైన 463 మంది విద్యార్థులు అల్ఫోర్స్‌లోనే ఉండడం విశేషం. ఈ సందర్భంగా విద్యార్థులను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అభినందించారు. విద్యార్థులకు ఎల్లప్పుడు ప్రోత్సాహాన్ని అందిస్తున్న తల్లిదండ్రులకు, ప్రతి సంవత్సరం అల్ఫోర్స్ విజయపరంపరను కొనసాగించడానికై ఆహర్నిశలు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి

## పది ఫలితాలలో ట్రినిటీ హవా



నవతెలంగాణ - కరీంనగర్

పదోతరగతి ఫలితాల్లో పెద్దపల్లి ట్రినిటీ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. 10జీపీఏ సాధించిన 32 మంది సాధించిన విద్యార్థులు కె.రిషి, ఏం.శశికాంత్, కె.సూర్యతేజ, కే.విజయ్ కుమార్, టి.అశ్విత, జి.హరిణి, ఎం.హిమాని, పి.మల్లిక, కే.మనస్విని, కే.మయూక, బి.నాగజ్యోతిక, ఏ.సహస్ర, ఎం.సాయి, అక్షయ్, టి.సాయి, హర్షిని, పి.సంజన, ఏ.సంజన తదితరులు, 9.8జీపీఏ 33 మంది, 9.7జీపీఏ 46మంది, 9.5జీపీఏ 33మంది, 9.3జీపీఏ 40మంది, 9.2జీపీఏ 38మంది, 9.0 జీపీఏ 23 మందితో పాటు పాఠశాలలో 245 మంది విద్యార్థులు 9.0 జీపీఏ ఆపై సాధించారు. సందర్భంగా విద్యార్థులను ట్రినిటీ విద్యాసంస్థల చైర్మెన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ విద్యార్థులు సాధించిన అద్భుత ఫలితాలే ట్రినిటీ విద్యాసంస్థలు అందిస్తున్న నాణ్యమైన విద్యకు నిదర్శనమని అన్నారు. నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా నాలుగు దశాబ్దాలుగా తమ విద్య సంస్థలు పని చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ట్రినిటీ విద్యాసంస్థల చైర్మెన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి

## పది ఫలితాలలో ప్యారడైజ్ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ - కొత్తపల్లి

మండలంలోని ప్యారడైజ్ పాఠశాల విద్యార్థులు బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో అద్భుత ఫలితాలు సాధించారు. పటిష్టమైన అకాడమిక్ ప్రణాళిక విద్యార్థుల నిర్విరామ కృషి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో నూరు శాతం ఫలితాలతో పాటు 10 జిపిఏలో 4, 9.0 జిపిఏపైన 49 మంది సాధించారని ప్యారడైజ్ విద్యాసంస్థల చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమారెడ్డి 10 జిపిఏ సాదించిన నలుగురు విద్యార్థులకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. సిఈఓ ఉమాకాంత్, ప్రిన్సిపాల్స్ వసంత, భార్గవ్, వైస్ ప్రిన్సిపాల్ ఎ.మధు, ఏఓ కె.శ్రీనివాస్‌రెడ్డి, భోధన, భోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.



విద్యార్థులతో చైర్మన్ డాక్టర్ పి. ఫాతిమారెడ్డి

## భగవతి, ఆర్విన్‌ట్రీ విద్యార్థుల హవా..

నవతెలంగాణ - కరీంనగర్

పదో తరగతి ఫలితాలలో భగవతి, అర్విన్‌ట్రీ పాఠశాల విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించారు. పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు 10జీపీఏ, నలుగురు 9.8జీపీఏ సాధించారని పాఠశాలల చైర్మెన్ బి.రమణరావు తెలిపారు. మొత్తం 72 మంది విద్యార్థులకు 63 విద్యార్థులు 'ఏ' గ్రేడ్‌తో 100 శాతం ఫలితాలను సాధించారని తెలిపారు. ఇ.వైశాలి, జి.సారిక, కె.శశ్విత, పి.మానస, జి.నితీష, వి.కుశల్ 10జీపీఏ, టి.విద్వాన్, సి.రేవన్ రెడ్డి, జి.శ్రీవర్షిత, కే.రిష్యన్త్ లు 9.8జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డైరెక్టర్ బి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాఠశాలల చైర్మెన్ బి.రమణరావు

## పారమిత విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు

నవతెలంగాణ - కరీంనగర్

పదో తరగతి వార్షిక ఫలితాల్లో పారమిత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. 11 మంది విద్యార్థులు 10జీపీఏ సాధించగా 20 మంది విద్యార్థులు 9.8జీపీఏ, 38 శాతం విద్యార్థులు 9.5 ఆపైన జీపీఏ, 65శాతం విద్యార్థులు 9 జీపీఏలు ఆపైన సాధించారు. 91 శాతం విద్యార్థులు 8 జీపీఏలు ఆపైన సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇ.ప్రసాద రావు పుష్పగుచ్ఛాలు ఇచ్చి, అభినందించారు. పారమిత విద్యాసంస్థలలో నైపుణ్యాలకు పెద్దపీట వేసి ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడం జరుగునని తెలిపారు. అలాగే విద్యార్థులను డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, దస్మిత ప్రసాద్, రాజేష్, వినోద రావ్, వీయూఎం ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ఎస్ఓడీ తిరుపతి రావు, ఉపాధ్యాయులు అభినందించారు.

### ఐఐటీలో సీటు సాధిస్తా : వేదగ్రాణి



పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల మార్గదర్శనంతోనే 10జీపీఏ సాధించా.. భవిష్యత్తులో ఐఐటీలో సీటు సాధించి గుగూల్ సీఈఓ సుందర్ పిచ్చాయ్‌లా ఒక పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీకి సీఈఓ కావడమే నా లక్ష్యం. ఇంట్లో తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉంది.

## వాణినికేతన్ విద్యార్థుల విజయదుంధుభి

నవతెలంగాణ - కరీంనగర్ : పది ఫలితాల్లో వాణినికేతన్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి విజయకేతనాన్ని ఎగురవేశారు. ఇందులో ఫిజా 10జీపీఏ సాధించగా నలుగురు 9.8జీపీఏ, ఐదుగురు 9.7జీపీఏ, ముగ్గురు 9.5జీపీఏ సాధించారు. 50 శాతానికిపైగా విద్యార్థులు 9జీపీఏ ఆపైన సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ పి.రేణుక అభినందించారు. 55 సంవత్సరాలుగా విలువలతో కూడిన విద్యను బోధిస్తూ స్థిరమైన ఫలితాలను సాధిస్తూ సమాజానికి ఉత్తమ పౌరులను అందిస్తున్న సంస్థ వాణినికేతన్ అని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.ప్రశాంత్, టి.నీలకంఠం, వి.హనుమంతరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సెయింట్ పాల్స్‌లో వంద శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ వావిలాలపల్లిలోని సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల డైరెక్టర్ రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ లీనా ప్రియదర్శిని తెలిపారు. కే.ప్రవళిక 10జీపీఏ, 9.0జీపీఏ పైన 13 మంది విద్యార్థులు, 8.0జీపీఏ పైన 11 మంది విద్యార్థుల ఉత్తీర్ణతతో వంద శాతం ఫలితాలు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల డైరెక్టర్, కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న సెయింట్ పాల్స్ పాఠశాల డైరెక్టర్ రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ లీనా ప్రియదర్శిని

## బ్లూ బెల్స్ విద్యార్థుల ప్రభంజనం



విద్యార్థులతో బ్లూ బెల్స్ పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్‌రెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్ : కరీంనగర్ పట్టణంలోని స్థానిక హనుమాన్ నగర్ బ్లూ బెల్స్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాలలో వరుసగా ఎనిమిదో సంవత్సరం 100శాతం ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించింది. మొత్తం 44 మంది విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు డి.అనుష్క, వి.అభిలాష్ 10జీపీఏ, ముగ్గురు విద్యార్థులు పి.అమితరెడ్డి, ఎస్.విజయ్, కే.అఖిలేష్ 9.8జీపీఏ, సీహెచ్.అశ్వంత్, ఎం.నూతన్, ఎ.వెంకట్ శౌర్య, జి.శివసాయి, ఎల్.అఖిల, జి. విష్ణుదత్తాత్రేయశర్మ 9.7జీపీఏ లు ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. 44 మంది విద్యార్థులకు గాను 28 మంది విద్యార్థులు 9జీపీఏ పైగా వచ్చిందని, వంద శాతం ఉత్తీర్ణత సాధించడంపై ఆనందం వ్యక్తం చేశారు.

# ఆశాజనకంగానే టెన్త్ ఫలితాలు

- ఈ యేడాది కూడా అత్యధిక ఉత్తీర్ణతలో బాలికలదే పైచేయి
- సత్తా చాటిన గురుకులాలు, కేజీబీవీలు, మోడల్‌స్కూళ్లు..
- రాష్ట్రంలో కరీంనగర్ జిల్లాకు 4వ స్థానం, 24వ స్థానంలో జగిత్యాల జిల్లా
- 6, 9 స్థానాల్లో రాజన్నసిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలు
- జూన్ 14 నుంచి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు

**నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి**

పదో తరగతి పరీక్షా ఫలితాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆశాజనకంగా కనిపించాయి. బుధవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ఎస్‌సీఆర్‌సీటీ కార్యాలయంలో పదో తరగతి ఫలితాలను విడుదల చేశారు. గత నెల 3 నుంచి 13వరకు జరిగిన పరీక్షలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 37700 మంది పరీక్ష రాశారు. ఇందులో బాలికలు 18469 మందికాగా బాలురు 19231మంది ఉన్నారు. ఏదేమైనా పదోతరగతి పరీక్షా ఫలితాల్లో అత్యధిక ఉత్తీర్ణతాశాతంతో బాలికలదే పై చేయిగా నిలిచింది. రాష్ట్రంలో కరీంనగర్ 4వ స్థానంలో నిలవగా జగిత్యాల 24వ స్థానానికి పరిమితమైంది. 6వ స్థానంలో రాజన్నసిరిసిల్ల జిల్లా, 9వ స్థానానికి పెద్దపల్లి జిల్లా పరిమితమైంది. మొత్తంగా ప్రయివేటుకు ధీటుగానే ఈసారి గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదవడం గమనార్హం.

| జిల్లా | హాజరైన విద్యార్థులు | | | ఉత్తీర్ణత పొందిన వారు | | | ఉత్తీర్ణతా శాతం | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | బాలురు | బాలికలు | మొత్తం | బాలురు | బాలికలు | మొత్తం | బాలురు | బాలికలు | మొత్తం |
| కరీంనగర్ | 6377 | 5751 | 12128 | 6024 | 5497 | 11521 | 94.46 | 95.58 | 95.00 |
| రాజన్నసిరిసిల్ల | 3124 | 3362 | 6486 | 2919 | 3202 | 6121 | 93.44 | 95.24 | 94.37 |
| పెద్దపల్లి | 4016 | 3911 | 7927 | 3683 | 3649 | 7332 | 91.71 | 93.3 | 92.49 |
| జగిత్యాల | 5714 | 5445 | 11159 | 4639 | 4740 | 9379 | 81.19 | 87.05 | 84.05 |
| మొత్తం | 19231 | 18469 | 37700 | 17265 | 17088 | 34353 | 89.77 | 92.52 | 91.12 |

## నాలుగు జిల్లాల్లో బాలికలే టాప్

ఉమ్మడి జిల్లాలోని కరీంనగర్, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల, జగిత్యాల జిల్లాల్లో బాలికలే అత్యధిక ఉత్తీర్ణత సాధించడంలో ముందువరుసలో ఉన్నారు. కరీంనగర్ జిల్లాలో మొత్తం 12128 మంది పరీక్ష రాయగా 11521 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలురు 94.46శాతంగా ఉండగా.. బాలికలు 95.58శాతం ఉత్తీర్ణులయ్యారు. రాజన్నసిరిసిల్ల జిల్లాలో 6486 మంది పరీక్ష రాస్తే 6121 మంది పాస్ అయ్యారు. ఇందులో బాలికలు 95.24శాతం ఉత్తీర్ణత సాధిస్తే బాలురు 93.44శాతం ఉత్తీర్ణులయ్యారు. పెద్దపల్లి జిల్లాలో 7927 మంది పరీక్ష రాయగా ఇందులో 7332 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో బాలికలు 93.3శాతం ఉత్తీర్ణత సాధించగా బాలురు 91.71శాతం పాస్ అయ్యారు. జగిత్యాల జిల్లాలో 11159 మంది పరీక్ష రాయగా 9379 మంది మాత్రమే (84.05శాతం) ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 87.05మంది పాస్ కాగా బాలురు 81.19 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ క్రమంలో ప్రయివేటు పాఠశాలల కంటే ప్రభుత్వ స్కూళ్లలోనే మెరుగైన ఫలితాలు వచ్చాయి. అందులోనూ కేజీబీవీలు, మోడల్‌స్కూళ్లు, గురుకులాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు జూన్ 4 నుంచి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్టు రాష్ట్ర విద్యాశాఖ తెలిపింది.

## సిద్ధార్థ విజయ ప్రభంజనం



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్‌రెడ్డి

**నవతెలంగాణ - కరీంనగర్**

స్థానిక మంకమ్మతోట, భగత్ నగర్‌లోని సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. 11 మంది విద్యార్థులు 10జీపీఏ, 14 మంది విద్యార్థులు 9.8జీపీఏ, 21 మంది విద్యార్థులు 9.7జీపీఏ, 125 మంది విద్యార్థులు 9.0జీపీఏ, అంతకన్నా ఎక్కువ పాయింట్లు సాధించారు. ఈ విద్యా సంవత్సరం మొత్తం 238 మంది విద్యార్థులు హాజరు కాగా 99 శాతం ఉత్తీర్ణతతో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్ రెడ్డి పుష్పగుచ్ఛాలతో విద్యార్థులను అభినందించారు. ఈ విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అచీవర్స్ విద్యార్థుల ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న అచీవర్స్ పాఠశాల డైరెక్టర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవి

**నవతెలంగాణ - కరీంనగర్**

స్థానిక కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాల విద్యార్థులు ఎస్సెస్సీ ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో అత్యధిక జీపీఏలు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఇందులో అత్యధిక జీపీఏలు సాధించి 100శాతం ఉత్తీర్ణతతో ముందు వరుసలో నిలిచారు. సబ్జెక్టుల వారిగా తెలుగులో 10 మంది, హిందీలో 10 మంది, ఇంగ్లీషులో 15 మంది, గణితంలో 10 మంది, సైన్స్‌లో 10 మంది, సోషల్‌లో 10 మంది అత్యధికంగా సాధించి అగ్రగామిగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవి లు సన్మానించి అభినందించారు.

## మానేరు విద్యార్థుల ప్రభంజనం



మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి



**నవతెలంగాణ - కరీంనగర్**

పదో తరగతి ఫలితాల్లో కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ జీపీఏ గ్రేడ్‌ను సాధించి ప్రభంజనం సృష్టించినట్లు మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు సనా ఫర్హత్, సహస్ర, శిరీష, చరిస్మా, స్ఫూర్తి, స్నిగ్ధ, హన్సిక, అన్నాన్, దర్శిల్ లు 10 జీపీఏ గ్రేడ్‌ను సాధించినట్లు తెలిపారు. 14 మంది విద్యార్థులు 9.8 జీపీఏ, 9.7 జీపీఏ గ్రేడ్ ఏడుగురు, 9.5 జీపీఏ 8మంది విద్యార్థులు సాధించగా మొత్తం 9పై జీపీఏ గ్రేడ్‌ను 54 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. మానేరు విద్యాసంస్థల విద్యార్థులందరు ఉత్తీర్ణులై 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఇటీవల దేశ వ్యాప్తంగా వెల్లడైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో సైతం మానేరు పూర్వ విద్యార్థులు దేశ వ్యాప్తంగా ర్యాంకులను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. కరీంనగర్‌లో 37 సంవత్సరాలుగా అత్యున్నతమైన ప్రమాణాలతో విద్యనందిస్తున్న ఏకైక విద్యాసంస్థ మానేరు అని అన్నారు. గత సంవత్సరంలో వెల్లడైన సెమ్స్ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్‌తో పాటు స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌ను సైతం కైవసం చేసుకొన్నట్లు గుర్తు చేశారు. అలాగే విద్యార్థులను మానేరు విద్యాసంస్థల డైరెక్టర్లు కడారి సునీతా రెడ్డి, కడారి కృష్ణారెడ్డి, కడారి శ్వేతారెడ్డి, ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు అభినందించారు.

## వసంత్ వ్యాలీ విద్యార్థులు విజయకేతనం



విద్యార్థులతో పాఠశాల కరస్పాండెంట్ స్వరూపబుచ్చిరెడ్డి

**నవతెలంగాణ - కరీంనగర్**

పదో తరగతి ఫలితాల్లో వసంత్ వ్యాలీ పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. జి.రుతిక్‌తేజ్, కే.కల్కివర్ధన్, పి.మణిదీప్, పి.రిషిక 10జీపీఏ సాధించారు. 35 మంది విద్యార్థులు 9పైబడిన జీపీఏలను సాధించారు. ధీటైన యాజమాన్య పర్యవేక్షణలో అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో ఇది సాధ్యమైందని పాఠశాల కరస్పాండెంట్ స్వరూప బుచ్చిరెడ్డి తెలిపారు.

## అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సాధన విద్యార్థులు

**నవతెలంగాణ - కరీంనగర్**

కరీంనగర్‌లోని స్థానిక జ్యోతినగర్‌లో గల సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వంద శాతం ఉత్తీర్ణత సాధించారని, 'ఏ' గ్రేడ్ 18 మంది విద్యార్థులు పొందారని పాఠశాల కరస్పాండెంట్ సీహెచ్.శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్, అకాడమిక్ డైరెక్టర్ సీహెచ్.నీలిమ పుష్పగుచ్ఛాలతో అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ సీహెచ్.శ్రీనివాస్‌రావు



# పది ఫలితాల్లో అల్ఫోర్స్ ప్రభంజనం

**నవతెలంగాణ - కరీంనగర్**

పదోతరగతి 2023 ఫలితాలలో అల్ఫోర్స్ అఖండ విజయం సాధించింది. అల్ఫోర్స్ గ్రూఫ్ అఫ్ స్కూల్‌కు చెందిన 106 మంది విద్యార్థులు విశేష ప్రతిభతో 10జీపీఏ సాధించారు. 96 మంది విద్యార్థులు 9.8జీపీఏ, 77 మంది 9.7జీపీఏ, ఒక విద్యార్థి 9.6 జీపీఏ, 71మంది విద్యార్థులు 9.5జీపీఏ సాధించారు. 9జీపీఏపైన 463 మంది విద్యార్థులు అల్ఫోర్స్‌లోనే ఉండడం విశేషం. ఈ సందర్భంగా విద్యార్థులను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అభినందించారు. విద్యార్థులకు ఎల్లప్పుడు ప్రోత్సాహాన్ని అందిస్తున్న తల్లిదండ్రులకు, ప్రతి సంవత్సరం అల్ఫోర్స్ విజయపరంపరను కొనసాగించడానికై ఆహర్నిశలు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి

## పది ఫలితాలలో ట్రినిటీ హవా



**నవతెలంగాణ - కరీంనగర్**

పదోతరగతి ఫలితాల్లో పెద్దపల్లి ట్రినిటీ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. 10జీపీఏ సాధించిన 32 మంది సాధించిన విద్యార్థులు కె.రిషి, ఏం.శశికాంత్, కె.సూర్యతేజ, కే.విజయ్ కుమార్, టి.అశ్విత, జి.హరిణి, ఎం.హిమాని, పి.మల్లిక, కే.మనస్విని, కే.మయూక, బి.నాగజ్యోతిక, ఏ.సహస్ర, ఎం.సాయి, అక్షయ్, టి.సాయి, హర్షిని, పి.సంజన, ఏ.సంజన తదితరులు, 9.8జీపీఏ 33 మంది, 9.7జీపీఏ 46మంది, 9.5జీపీఏ 33మంది, 9.3జీపీఏ 40మంది, 9.2జీపీఏ 38మంది, 9.0 జీపీఏ 23 మందితో పాటు పాఠశాలలో 245 మంది విద్యార్థులు 9.0 జీపీఏ ఆపై సాధించారు. సందర్భంగా విద్యార్థులను ట్రినిటీ విద్యాసంస్థల చైర్మెన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ విద్యార్థులు సాధించిన అద్భుత ఫలితాలే ట్రినిటీ విద్యాసంస్థలు అందిస్తున్న నాణ్యమైన విద్యకు నిదర్శనమని అన్నారు. నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా నాలుగు దశాబ్దాలుగా తమ విద్య సంస్థలు పని చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ట్రినిటీ విద్యాసంస్థల చైర్మెన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి

## పది ఫలితాలలో ప్యారడైజ్ విద్యార్థుల ప్రభంజనం

**నవతెలంగాణ - కొత్తపల్లి**

మండలంలోని ప్యారడైజ్ పాఠశాల విద్యార్థులు బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో అద్భుత ఫలితాలు సాదించారు. పటిష్టమైన అకాడమిక్ ప్రణాళిక విద్యార్థుల నిర్విరామ కృషి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో నూరు శాతం ఫలితాలతో పాటు 10 జిపిఏలో 4, 9.0 జిపిఏపైన 49 మంది సాధించారని ప్యారడైజ్ విద్యాసంస్థల చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమారెడ్డి 10 జిపిఏ సాదించిన నలుగురు విద్యార్థులకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. సిఈఓ ఉమాకాంత్, ప్రిన్సిపాల్స్ వసంత, భార్గవ్, వైస్ ప్రిన్సిపాల్ ఎ.మధు, ఏఓ కె.శ్రీనివాస్‌రెడ్డి, భోధన, భోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.



విద్యార్థులతో చైర్మన్ డాక్టర్ పి. ఫాతిమారెడ్డి

## భగవతి, ఆర్విన్‌ట్రీ విద్యార్థుల హవా..

**నవతెలంగాణ - కరీంనగర్**

పదో తరగతి ఫలితాలలో భగవతి, అర్విన్‌ట్రీ పాఠశాల విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించారు. పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు 10జీపీఏ, నలుగురు 9.8జీపీఏ సాధించారని పాఠశాలల చైర్మెన్ బి.రమణరావు తెలిపారు. మొత్తం 72 మంది విద్యార్థులకు 63 విద్యార్థులు 'ఏ' గ్రేడ్‌తో 100 శాతం ఫలితాలను సాధించారని తెలిపారు. ఇ.వైశాలి, జి.సారిక, కె.శశ్విత, పి.మానస, జి.నితీష, వి.కృషల్ 10జీపీఏ, టి.విద్వాన్, సి.రేవన్ రెడ్డి, జి.శ్రీవర్షిత, కే.రిష్వన్త్ లు 9.8జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డైరెక్టర్ బి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాఠశాలల చైర్మెన్ బి.రమణరావు

## పారమిత విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు

**నవతెలంగాణ - కరీంనగర్**

పదో తరగతి వార్షిక ఫలితాల్లో పారమిత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. 11 మంది విద్యార్థులు 10జీపీఏ సాధించగా 20 మంది విద్యార్థులు 9.8జీపీఏ, 38 శాతం విద్యార్థులు 9.5 ఆపైన జీపీఏ, 65శాతం విద్యార్థులు 9 జీపీఏలు ఆపైన సాధించారు. 91 శాతం విద్యార్థులు 8 జీపీఏలు ఆపైన సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇ.ప్రసాద రావు పుష్పగుచ్ఛాలు ఇచ్చి, అభినందించారు. పారమిత విద్యాసంస్థలలో నైపుణ్యాలకు పెద్దపీట వేసి ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడం జరుగునని తెలిపారు. అలాగే విద్యార్థులను డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, దస్మిత ప్రసాద్, రాజేష్, వినోద రావ్, వీయూఎం ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ఎస్‌ఓడీ తిరుపతి రావు, ఉపాధ్యాయులు అభినందించారు.

### ఐఐటీలో సీటు సాధిస్తా : వేదగ్రాణి



పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల మార్గదర్శనంతోనే 10జీపీఏ సాధించా.. భవిష్యత్తులో ఐఐటీలో సీటు సాధించి గుగూల్ సీఈఓ సుందర్ పిచ్చాయ్‌లా ఒక పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీకి సీఈఓ కావడమే నా లక్ష్యం. ఇంట్లో తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉంది.

## వాణినికేతన్ విద్యార్థుల విజయదుంధుభి

**నవతెలంగాణ - కరీంనగర్ :** పది ఫలితాల్లో వాణినికేతన్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి విజయకేతనాన్ని ఎగురవేశారు. ఇందులో ఫిజా 10జీపీఏ సాధించగా నలుగురు 9.8జీపీఏ, ఐదుగురు 9.7జీపీఏ, ముగ్గురు 9.5జీపీఏ సాధించారు. 50 శాతానికిపైగా విద్యార్థులు 9జీపీఏ ఆపైన సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ పి.రేణుక అభినందించారు. 55 సంవత్సరాలుగా విలువలతో కూడిన విద్యను బోధిస్తూ స్థిరమైన ఫలితాలను సాధిస్తూ సమాజానికి ఉత్తమ పౌరులను అందిస్తున్న సంస్థ వాణినికేతన్ అని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.ప్రశాంత్, టి.నీలకంఠం, వి.హనుమంతరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సెయింట్ పాల్స్‌లో వంద శాతం ఉత్తీర్ణత

**నవతెలంగాణ - కరీంనగర్**

కరీంనగర్ వావిలాలపల్లిలోని సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల డైరెక్టర్ రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ లీనా ప్రియదర్శిని తెలిపారు. కే.ప్రవళిక 10జీపీఏ, 9.0జీపీఏ పైన 13 మంది విద్యార్థులు, 8.0జీపీఏ పైన 11 మంది విద్యార్థుల ఉత్తీర్ణతతో వంద శాతం ఫలితాలు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల డైరెక్టర్, కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న సెయింట్ పాల్స్ పాఠశాల డైరెక్టర్ రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ లీనా ప్రియదర్శిని

## బ్లూ బెల్స్ విద్యార్థుల ప్రభంజనం



విద్యార్థులతో బ్లూ బెల్స్ పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్‌రెడ్డి

**నవతెలంగాణ - కరీంనగర్ :** కరీంనగర్ పట్టణంలోని స్థానిక హనుమాన్ నగర్ బ్లూ బెల్స్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాలలో వరుసగా ఎనిమిదో సంవత్సరం 100శాతం ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించింది. మొత్తం 44 మంది విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు డి.అనుష్క, వి.అభిలాష్ 10జీపీఏ, ముగ్గురు విద్యార్థులు పి.అమితరెడ్డి, ఎన్.విజయ్, కే.అఖిలేష్ 9.8జీపీఏ, సీహెచ్.అశ్వంత్, ఎం.నూతన్, ఎ.వెంకట్ శౌర్య, జి.శివసాయి, ఎల్.అఖిల, జి. విష్ణుదత్తాత్రేయశర్మ 9.7జీపీఏ లు ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. 44 మంది విద్యార్థులకు గాను 28 మంది విద్యార్థులు 9జీపీఏ పైగా వచ్చిందని, వంద శాతం ఉత్తీర్ణత సాధించడంపై ఆనందం వ్యక్తం చేశారు.

## 'పది' ఫలితాల్లో ముస్తాబాద్ మోడల్ స్కూల్ హవా

**నవతెలంగాణ - ముస్తాబాద్ :** మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు మొత్తం 507 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్ష రాయగా 483 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత 96.6శాతం 10జీపీఏ రెండు పాఠశాలల విద్యార్థులకు సాధించారు. గున్నాల వైష్ణవి మోడల్ స్కూల్ నామాపూర్ పాఠశాల, గురుకుల పాఠశాల ముస్తాబాద్ కావేరి రోషిక్‌లకు 10జిపి సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండాపూర్, మహర్షి హైస్కూల్ 100శాతం ఉత్తీర్ణత సాధించాయి. 10జిపి సాధించిన విద్యార్థులను మండల విద్యాధికారి బన్నాజి, మండల ప్రజాప్రతినిధులు అభినందించారు.

## 'పది'లో ఇల్లంతకుంట ప్రభుత్వ పాఠశాలల జయకేతనం

**నవతెలంగాణ - ఇల్లంతకుంట :** బుధవారం వెలువడిన పదవతరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు జయకేతనం ఎగుర వేశాయి. ఇల్లంతకుంట మండలంలో 418విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 406ఉతీర్ణులైనట్టు ఎంఈవో బన్నాజీ తెలిపారు. 97.13శాతం ఉత్తీర్ణత శాతం సాధించారన్నారు. పెద్దలింగాపూర్ హైస్కూల్‌లో ఒకరు, ఆదర్శ పాఠశాలలో ముగ్గురు, కేరళ మోడల్ స్కూల్‌లో ఒకరు 10జీపీఏ సాధించారని తెలిపారు. మొత్తం 12ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించి ప్రయివేట్ పాఠశాలకు ధీటుగా నిలిచినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలను మరింత ప్రోత్సహించాలని, అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు, సహకరించిన తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



నందిని నిహారిక వైష్ణవి వైష్ణవి వెన్నెల

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

**నవతెలంగాణ - సిరిసిల్ల :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు జిల్లా గ్రాడిట్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిలుకుల జయవర్ధన్ ఆధ్వర్యంలో గాజుల వర్షిత,న్యాత శ్యామ్, కంచర్ల ఉషా శ్రీలను సన్మానించి నగదు ప్రోత్సాహం తోపాటు మెమోంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీజేఏ అధ్యక్షుడు చిలుముల జయవర్ధన్‌తోపాటు, ఒకటవ వార్డు కౌన్సిలర్ పోచవేని సత్యా ఎల్లయ్య, బీసీ విద్యార్థి సంఘ నాయకుడు కంచర్ల రవి పాల్గొన్నారు.



## పదిలో సత్తాచాటిన విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు

**నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సత్తాచాటారు. ఎ. మనోజ్ కుమార్, కే. మనోజ్ఞ, యం. రచనలు 10జిపిఏ సాధించగా మనీషా దేవసి, బిక్కునూరి అనుశ్రీ, పోతారం దీక్షిత్, బాద గోపిక మధు ప్రియ, ఆకుల మనోజ్ఞ, కేశెట్టి సాహితి, మహ్మద్ సోఫియా తబాసుమ్, సద్ది అనిల్, పాటి చక్రి సింహా, మారిపెల్లి విఘ్నేష్‌లు 9.8 జిపిఏ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ లతీఫ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్‌లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలా ఈ సంవత్సరం కూడా తమ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో రాణించడం సంతోషకరమన్నారు. పరీక్షలు అంటే భయపడకుండా ఇష్టంగా చదువుకొని విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించి తమ కుటుంబ సభ్యుల ఆశయాలను సాధించడం జరిగిందన్నారు. ఇకముందు కూడా విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ కష్టపడి, ఇష్టపడి ఉన్నత చదువులు చదువుకోవాలని సూచించారు. 10జీపీఏ, 9.8జీపీఏ సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. మంచి ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కరస్పాండెంట్ లతీఫ్, ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్‌లు అభినందించారు.



విజ్ఞాన్ పాఠశాలలో 10 జిపిఏ సాధించిన విద్యార్థులు

## మొదటి సంవత్సరంలో కోల మనోజ్‌కు ఏ-గ్రేడ్



**నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన కోల మనోజ్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఏ గ్రేడ్ సాధించగా బుధవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మనోజ్‌ను అభినందిచారు. కోల మోహన్ - వనజల ద్వితీయ కుమారుడు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాల్లో 470 మార్కులకు గాను 464 మార్కులతో ఏ గ్రేడ్ సాధించాడు. మార్కులు సాధించిన కోల మనోజ్‌తో పాటు వారి తల్లిదండ్రులను, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు నంది కిషన్, పట్టణ అధ్యక్షులు బాధ రమేష్, గౌరవ సలహదారులు మీసం రాజం, గంభీరావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామిగౌడ్, ఉపసర్పంచ్ నాగరాజుగౌడ్, ఎల్లారెడ్డిపేట బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్‌రెడ్డి, నాయకులు ఎలగందుల నరసింహులు, బాబు, శంకర్, ముదిరాజ్, నర్సింలు మనోజ్‌ను అభినందించారు.

## పది విద్యార్థులకు అదనపు కలెక్టర్ అభినందన

**నవతెలంగాణ - తంగళ్ళపల్లి :** పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ముందున్నారు. బుధవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో మండలానికి చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల నేరెళ్లలో జీ.శ్రీవిద్య 10జీపీఏ సాధించింది. తంగళ్ళపల్లి మండలంలో మొత్తం జిల్లా పరిషత్ పాఠశాలలతో పాటు గురుకులాల పాఠశాలలో కలుపుకొని 12పాఠశాలల విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 9పాఠశాలల్లోని విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం 95.5శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇవే కాకుండా ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా ఉత్తమ ఫలితాలు సాధించగా పలువురు అభినందించారు.



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్

# 'పది' ఫలితాల్లో సిద్ధార్థ పాఠశాల విజయకేతనం



వి సిద్ధార్థ అంజలి అభిజ్ఞ హ్రీతిక స్ఫూర్తి వైష్ణవి సుచిస్మిత ప్రహర్షిత వెంకటసాయి కృష్ణ

**నవతెలంగాణ - సిరిసిల్ల :** తెలంగాణ రాష్ట్రంలో బుధవారం ఎస్ఎస్సి ఫలితాలు విడుదలయ్యాయి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. 9 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మొదటి స్థానంలో నిలిచారు. 100% ఉత్తీర్ణత సాధించడంతో పాటు 11 మంది విద్యార్థులు 9.8 జీపీఏ, 12 మంది విద్యార్థులు 9.7 జిపిఏ, 16 మంది విద్యార్థులు 9.5 జీపీఏ, వందమందికి పైగా విద్యార్థులు 9.0 ఆపైన సాధించారని పాఠశాల కరస్పాండెంట్ నాగుల సంతోష్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు.

ఇంతటి ఘన విజయాన్ని సాధించిపెట్టిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు కరస్పాండెంట్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సిద్ధార్థ విద్యాసంస్థల స్థాపించినప్పటి నుండి ప్రతి సంవత్సరం అత్యధిక గ్రేడ్లు సాధిస్తూ సిరిసిల్ల ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో నిలబడి ఎంతో గర్వంగా ఉందని ఇది కేవలం విద్యార్థుల ఉపాధ్యాయుల అకుంఠిత దీక్షతోనే సాధ్యమవుతుందని కరస్పాండెంట్ నాగుల సంతోష్‌గౌడ్ తెలిపారు.

రానున్న కాలంలో సిద్ధార్థ విద్యా సంస్థలను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ఎంతో మంది విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తామన్నారు. ప్రతినిత్యం చదువులో రాణించాలని ప్రోత్సహించిన కరస్పాండెంట్‌కు ఉపాధ్యాయులకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు..

# పది ఫలితాల్లో ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

**నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు గొల్లపల్లి, బొప్పాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ఎల్లారెడ్డి పేట ప్రభుత్వ పాఠశాలలో నేవూరి హరిక, మహ్మద్ రేహంత్ విద్యార్థులు 10జీపీఏ సాధించారు. అదేవిధంగా బి.హరిణి, ఎస్.పల్లవి, జి.వైష్ణవిలు 9.8జిపిఏ సాధించారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన జి.సుప్రిత 10జీపీఏ సాధించింది. బొప్పాపూర్ గ్రామానికి చెందిన పి.తన్విత 10జీపీఏ సాధించగా పి.అభిషేక్ 9.8సాధించాడు. తిమ్మాపూర్, గొల్లపల్లి, అల్మాస్‌పూర్, వెంకటాపూర్, నారాయణపూర్, దుమాల, దుమాల గ్రామంలోని గిరిజన గురుకుల పాఠశాల, అల్మాస్‌పూర్‌లోని కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణులై ప్రభుత్వ పాఠశాలలో సత్తాచాటారు. ప్రైవేట్ పాఠశాలలైన గొల్లపల్లి జ్ఞానదీప్ పాఠశాలలో 10జీపీఏ ఒక్కరు సాధించగా ఆ పాఠశాలలోని విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ముగ్గురు 10జీపీఏ సాధించడమే కాకుండా 100శాతం ఉత్తీర్ణులయ్యారు. శ్రీ చైతన్య హై స్కూల్‌లో ఒక్కరు 10జీపీఏ సాధించారు. ఈ పాఠశాల కూడా 100శాతం ఉత్తీర్ణత వచ్చింది. 10జీపీఏ, 9.8 సాధించిన విద్యార్థులను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు, ఎంపిపి పిల్లి రేణుక, సింగిల్ విండో చైర్మన్‌లు గుండారపు కృష్ణారెడ్డి, రామాగిరి సుదీర్‌రావు, వైస్ చైర్మెన్ బుగ్గ కృష్ణ మూర్తి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాష, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, మండల కోఆప్షన్ సభ్యుడు జబ్బార్, బొప్పాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొండ రమేష్‌గౌడ్, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు అప్సరున్నిసా, యాదవ సంఘం అధ్యక్షుడు మెండే శ్రీనివాస్, బండలింగంపల్లి మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి దేవయ్య, సింగారం సర్పంచ్ నర్సాగౌడ్, ఉప సర్పంచ్ షేక్ ఉస్మాన్, ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు మామిండ్ల తిరుపతిబాబు, బిసి సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడు చొక్కి కైలాసం, సర్పంచ్‌లు పాశం సరోజన దేవారెడ్డి, మక్కు శంకర్, ముక్క మధుకర్, కొత్తపల్లి వాణి - నర్సింలు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, బిజెపి సీనియర్ నాయకులు పట్టూరి రాజేశం గుప్తా, బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ అహ్మద్, బిఎస్‌పి మండల అధ్యక్షులు నీరటి భాను, కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు షేక్ సాహెబ్‌లు విద్యార్థులను అభినందించారు.



మండలంలో 10జీపీఏ సాధించిన విద్యార్థులు

## పది ఫలితాల్లో క్రిష్ణవేణి ప్రభంజనం




ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో ప్రతాప రామకృష్ణ

**నవతెలంగాణ - వేములవాడ :** వేములవాడ పట్టణంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. బుధవారం విడుదలైన పది ఫలితాల్లో పాఠశాలకు చెందిన భువనకతి, ఆలంపల్లి దివితలు 10 కి 10 జీపీఏ సాధించగా, మల్యాల అక్షయ్, వాలద్రి హర్షిత్ రెడ్డి, సన్నిధి రాజ్యలక్ష్మి, గిరి వర్షిణిలు 9.8లు సాధించారు. శ్రీ రామోజు అమూల్య 9.7జిపిఏ సాధించగా, నలుగురు విద్యార్థులు 9.5, ఐదుగురు 9.3, ముగ్గురు 9.2, ఇద్దరు 9.0 జిపిఏలు సాధించారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకష్ణ, పాఠశాల కరస్పాండెంట్ సన్నిధి వెంకటకృష్ణలు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమములో ఇప్పాపుల వినోద్, కుమ్మరి శంకర్, ప్రినిపల్ కల్యాణ్ కుమార్ పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో సత్తాచాటిన గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు

**నవతెలంగాణ - వేములవాడ**

వేములవాడ పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు మరోసారి సత్తా చాటారు. బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో పాఠశాలకు చెందిన జి.సమన్విత 10కి 10 జిపిఏ, బి.నాగ వైష్ణవి 9.8, ఆర్.ప్రణీత్ 9.7, ఏ.కార్తీక్ 9.5, ఎం.శివ దీప్తి 9.5 జిపిఏ సాధించగా, 15 మందికి పైగా 9 జిపిఏ సాధించారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమా-రమేష్ పుష్ప గుచ్ఛంతో అభినందించారు. గత ఏడాది నాలుగు పదికి పది జిపిఏలు సాధించి పట్టణంలో అగ్రగామిగా నిలిచామని, అదే విధంగా ఈ సంవత్సరం పదికి పది జిపిఏ సాధించి మరోసారి విజయకేతనం ఎగరవేశామని అన్నారు. దీనికి సహకరించిన ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## 10వ తరగతి పరీక్షల్లో 97 శాతం ఉత్తీర్ణత

### ఓదెల మండల ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

**నవతెలంగాణ-ఓదెల:**

మండలంలోని ఓదెల, పొత్కపల్లి, గుంపుల, కొలనూరు, కనగర్తి ప్రాథమిక ఉన్నత పాఠశాలలతో పాటు మండల కేంద్రంలోని కస్తూరిబా, ఆదర్శ పాఠశాలలో 239 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయగా 233 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 239 మంది విద్యార్థుల్లో బాలురు 142 మంది, బాలికలు 97 మంది పరీక్షలు రాయగా 139 మంది బాలురు 94 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు. అంతేకాక పొత్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పుల్లూరి హరిచరణ్ 9.8 జీపీఏ, రాసాల అమూల్య 9.7 జీపీఏ సాధించి మండలంలో టాపర్‌గా నిలిచారు. వీరితో పాటు 9 జీపీఏ పైన సాధించిన విద్యార్థులు 17 మంది ఉన్నారు. ఈ సందర్భంగా 9.8 సాధించిన హరిచరణ్, 9.7 సాధించిన అమూల్య, 9 జీపీఏ సాధించిన విద్యార్థులతో పాటు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, వారు ఉత్తీర్ణత సా ధించడానికి తోడ్పడిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను మండల విద్యా ధికారి రాజయ్య అభినందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ.. ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో విద్యార్థినీ విద్యార్థులు 97శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వంగా ఉందన్నారు.




## 'పది'లో జూలపల్లి ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థినుల ప్రతిభ

**నవతెలంగాణ-జూలపల్లి:** మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థినులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటారు. బోడ శ్రీ వైష్ణవి రెడ్డి, నాంపల్లి శాలిని అనే విద్యార్థినులు 10 జీపీఏ సాధించినట్లు పాఠశాల హెచ్ఎం సరస్వతి తెలిపారు. మండలంలో మొత్తం 282 మంది విద్యార్థులు రాయగా అందులో 246 మంది ఉత్తీర్ణత సాధించారు. 87 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో కవిత తెలిపారు.



## ఎస్ఎస్‌సీ ఫలితాల్లో సింగరేణి పాఠశాల ముందంజ



వివరాలు వెల్లడిస్తున్న డీజీఎం పర్సనల్ జి.రాజేంద్రప్రసాద్

**నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ:**
బుధవారం విడుదలైన ఎస్ఎస్‌సీ ఫలితాల్లో 90 శాతం ఉత్తీర్ణతతో సెక్టార్-3 సింగరేణి పాఠశాల ముందంజగా నిలిచింది. ఈ విషయమై స్థానిక 8వ కాలనీలోని సింగరేణి పాఠశాల 10వ తరగతిలో 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఏరియా డీజీఎం పర్సనల్ అండ్ అధికార ప్రతినిధి పాఠశాల కరెస్పాండంట్ జి.రాజేంద్ర ప్రసాద్ బుధవారం వివరాలు వెల్లడించారు. సింగరేణి పాఠశాల ఈ సంవత్సరం 60 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 54 మంది ఉత్తీర్ణత సాధించారని.. ఇందులో 9.3 జీపీఏతో ఇద్దరు, 9.2 జీపీఏతో ఒక్కరు, 9.0 జీపీఏతో ఒక్కరు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఫెయిలైన విద్యార్థుల్లో ఐదుగురు జనరల్ సైన్స్, ఒక్కరు మాథ్స్, ఒక్కొక్క సబ్జెక్ట్ తప్పారని పాఠశాల హెడ్ మాస్టర్ జె.పురుషోత్తం తెలిపారు.

## విశ్వ భారతి విద్యార్థుల విజయ ప్రభంజనం








అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులు

**నవతెలంగాణ-గోదావరిఖని:**
ఎన్టీపీసీ ఏరియా అన్నపూర్ణ కాలనీలోని విశ్వభారత్ హై స్కూల్ విద్యార్థులు ఎస్ఎస్‌సీ ఫలితాల్లో విజయఢంకా మోగించారు. అర్చన,




అభినందిస్తున్న విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్

అనుశ్రీ, సుస్మిత ముగ్గురు విద్యార్థులు 9.8 జీపీఏ సాధించగా, వెంకట రమణారావు, శ్రీరామ్, వంశీ, నాజియా, ఆకాంక్ష, చందన, ధనుష్ ఏడుగురు విద్యార్థులు 9.5 జీపీఏ సాధించారు. ఇంకా 9.3 జీపీఏ ఆరుగురు విద్యార్థులు, 9.2 జీపీఏ ముగ్గురు విద్యార్థులు, 9.0 జీపీఏ ఏడుగురు విద్యార్థులు సాధించి విశ్వ భారతి తిరుగులేని విజయ పరంపరను కొనసాగించారు. ఈ సందర్భంగా విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ అభినందించారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడం అభినందనీయం

**రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



అభినందిస్తున్న రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**నవతెలంగాణ-గోదావరిఖని:**
ఇంటర్మీడియట్ ఫలితాల్లో గోదావరిఖనిలోని కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడం అభినందనీయమని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం గోదావరిఖనిలోని కాకతీయ జూనియర్ కళాశాలలో రాష్ట్రస్థాయి మార్కులను సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులంతా క్రమశిక్షణతో మరింత ఉన్నతంగా ఎదగాలన్నారు. విద్యార్థులు కార్పొరేట్ స్థాయికి ధీటుగా రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించడం పారిశ్రామిక ప్రాంతానికే గర్వకారణమన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, నాయకులు తానిపర్తి గోపాల్ రావు, ఆడప శ్రీనివాస్, ఇంజపురి నవీన్, రాజేష్, కళాశాల కరాస్పాండెంట్ ఆకుల శ్రీనివాస్, ప్రిన్సిపల్ ఉపేందర్ కుమార్ తదితరులున్నారు.

# 'పది' ఫలితాల్లో తొమ్మిదవ స్థానంలో పెద్దపల్లి

**పెద్దపల్లి కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



**నవతెలంగాణ-పెద్దపల్లి:**
పదో తరగతి ఫలితాల్లో పెద్దపల్లి జిల్లా విద్యార్థులు రాష్ట్రంలో 9వ స్థానంలో నిలిచారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. గత ఏడాది 12వ స్థానంలో ఉండగా ఈ ఏడాది తొమ్మిదవ స్థానంలో నిలిచి మూడు స్థానాలు పెంచారని చెప్పారు. పెద్దపల్లి జిల్లాలో పదో తరగతిలో బాలురు 4 వేల 16 మంది పరీక్షలు రాయగా.. మూడు వేల 683 మంది పాసయ్యారు. 90.71 శాతం ఉత్తీర్ణత సాధించారని, బాలికలు 3 వేల 911 మంది పరీక్షలు రాయగా 3 వేల 649 మంది పాసై 93.3 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మొత్తం 7 వేల 927 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 7 వేల 332 మంది పాసై 92.49 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం, ప్రత్యేక తరగతుల నిర్వహణ, స్టడీ మెటీరియల్ తయారు చేసి విద్యార్థులకు అందించడం లాంటి చర్యల కారణంగా పెద్దపల్లి జిల్లాలో ఫలితాలు ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయన్నారు. భవిష్యత్తులో మరింత కట్టుదిట్టంగా ప్రణాళిక తయారు చేసి రాష్ట్రంలో మెరుగైన స్థానాన్ని కైవసం చేసుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాల సాధనకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, బోధన ఉపాధ్యాయులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేసినట్లు తెలిపారు.

**ఇంటర్ టాపర్లకు అభినందన**

ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో అత్యున్నత మార్కులు సాధించి టాపర్లుగా నిలిచిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అభినందించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లాలోని గురుకులాల్లో చదువుకొని అత్యున్నత మార్కులు సాధించిన ఇంటర్ టాపర్లను కలెక్టర్ అభినందించారు. జిల్లాలో ఉన్న మూడు మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో అద్భుతమైన ఇంటర్ ఫలితాలు వచ్చాయని, పెద్దపల్లి తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికలు జూనియర్ కళాశాల సీఈసీలో 88 శాతం, ఎంఈసీ 58.5 శాతం, మంథని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికలు జూనియర్ కళాశాల ఎంపీసీలో 5 శాతం, బైపీసీ 95.5 శాతం, రామగుండం మైనారిటీ గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో ఎంపీసీ 88 శాతం, బైపీసీ 66 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని అధికారులు వివరించారు. జిల్లాలోని మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను కలెక్టర్ అభినందిస్తూ, నీట్ అర్హత పరీక్ష ఎలా రాసారని, ఎంసెట్ పరీక్షలో కూడా రాణించాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లాలో మైనారిటీ కళాశాలలో ఫెయిల్ అయిన విద్యార్థులపై శ్రద్ధ వహించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, సప్లిమెంటరీ పరీక్షలో వారందరూ పాసయ్యే విధంగా అవసరమైన శిక్షణ అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్, పెద్దపల్లి తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికలు, కళాశాల ప్రిన్సిపాల్ వై.సుజాత, రామగుండం మైనారిటీ గురుకుల బాలుర కళాశాల ప్రిన్సిపాల్ మిర్జా సిరాజ్ బేగ్, మంథని మైనారిటీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ అస్మా జబీస్, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సీ ఫలితాల్లో గాయత్రి విద్యార్థుల 100 శాతం ఉత్తీర్ణత




ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న గాయత్రి విద్యాసంస్థల యాజమాన్యం

**నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎస్ఎస్‌సీ 2023 ఫలితాల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. వేముల యజ్ఞ తేజు 9.8, కూన రుత్విక్ 9.8, బద్దిపల్లి చైతన్య 9.5, బండి మణితేజ 9.3, సుంకనపెల్లి మనస్విని 9.2 జీపీఏ సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్-ఎస్‌సీ ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థులను, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, స్రవంతి పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సీ ఫలితాల్లో సత్తా చాటిన కేజీబీవీ విద్యార్థినులు



చేగొండ నక్షత్ర
9.5 జీపీఏ



నీలం విద్య శ్రీ
8.2 జీపీఏ

**నవతెలంగాణ-ముత్తారం:**
ఎస్ఎస్‌సీ ఫలితాల్లో ముత్తారం మండలంలోని జడ్పీ హెచ్ఎస్ పోతారం, ముత్తారం కేజీబీవీ విద్యార్థులు సత్తా చాటారు. జడ్పీహెచ్ఎస్ పోతారం పాఠవాల నుంచి 32 మంది వంద శాతం పాస్ అయ్యి 9.5 జీపీఏతో చేగొండ నక్షత్ర, 9.3 జీపీఏతో ఎర్రం సుశ్మిత, 9 జీపీఏతో పి.హేమలత, ఎ.స్నేహలత టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా వారిని ప్రధానోపాధ్యాయులు చేగొండ రాజ్‌కుమార్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. కేజీబీవీలో మొత్తం 15 మంది ఎస్ఎస్‌సీ విద్యార్థులు పరీక్షలు రాయగా, 15 మంది పాసై, 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎస్.కమల ఒక ప్రకటనలో తెలిపారు. నీలం విద్య శ్రీ 8.2 జీపీఏ, రాజనాల రేష్మలత 8.0 జీపీఏ సాధించినట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్.కమల అభినందించారు.

## పదిలో కేజీబీఎస్ విద్యార్థుల హవా

**విద్యార్థులను అభినందించిన వైస్ ఎంపీపీ**

**నవతెలంగాణ-రామగిరి:**
మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యార్థులు పది పరీక్ష ఫలితాల్లో ప్రతిభను చాటారు. బుధవారం విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కేజీబీఎస్ విద్యార్థులు అత్యధిక మార్కులతో వందశాతం ఉత్తర్ణీత సాధించడంతో పాటు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. పాఠశాలలో చదువుకున్న బి,రమ్యశ్రీ 10 జీపీఏతో ప్రథమస్థానం, జి అశ్విత 9.8 జీపీఏతో ఆర్.కృష్ణవేణి, 9.8 ద్వితీయ, ఎన్.అక్షయ 9.7 జీపీఏతో తృతీయ స్థానంలో నిలిచారు. అత్యధిక జీపీఏ సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను రామగిరి వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి బాస్కర్‌తో పాటు పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.






# ఎస్ఎస్సీ ఫలితాల్లో నారాయణ విద్యాసంస్థ విజయదుందుభి

**నవతెలంగాణ-గోదావరిఖని:** గోదావరిఖని మార్కండేయక కాలనీలోని నారాయణ హైస్కూల్ విద్యార్థులు బుధవారం విడుదల అయిన ఎస్ఎస్సీ ఫలితాల్లో విజయ దుందుభి మోగించారు. పాఠశాలకు చెందిన డి.మనోజ్ఞ, శ్రేయా నారాయణ్ 10కి 10 జీపీఏ సాధించి మొదటి స్థానంలో నిలిచారు. పాఠశాలలో నిరంతరం నిర్వహించిన పరీక్షలు, అధ్యాపకుల శిక్షణతో అత్యుత్తమ ఫలితాలను సాధించారు. ఈ ఫలితాలను సాధించిన విద్యార్థులకు తోడ్పడిన అధ్యాపక బృందానికి నారాయణ విద్యా సంస్థల ఏజీఎం శ్రీ చైతన్య రావు అభినందనలు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రిన్సిపాల్ రజనీ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ జి.వెంకటస్వామి, పదో తరగతి ఇంచార్జి బి.సునీత, అధ్యాపకులున్నారు.

